సూపర్ సమీర్

అదరగొడుతున్న దివ్యాంగ క్రికెటర్

జగద్గిరిగుట్ట, డిసెంబరు17: ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని చేతల్లో చూపెట్టాడు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపిస్తూ క్రికెట్‌లో అదరగొడుతున్నాడు దివ్యాంగ యువకుడు. ఒకప్పుడు బడికి దూరమై ఇంటికి పరిమితమైనా ఏనాడు ఆత్మ విశ్వాసం కోల్పోలేదు. రంగారెడ్డినగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్‌కు చెందిన సమీర్ పోలియో బాధితుడు. రెండు కాళ్లు పనిచేయ కున్నా..వీల్‌చైర్ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తు న్నాడు. ఈనెల 6న భోపాల్ జరిగిన జాతీయ పోటీల్లో తెలంగాణ వికెట్‌కీపర్‌గా జట్టు విజ యంలో కీలకమయ్యాడు. అయితే జీవనో పాధి కోసం సమీర్ ప్రస్తుతం ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నట్లు తెలిపాడు. టోర్నీలో బెస్ట్ కీపర్‌గా నిలిచి హైదరాబాద్‌కు వచ్చిన సమీర్‌ను అతని స్నేహితులు ఘనంగా సన్మా నించారు. ఆర్థిక తోడ్పాటు అందిస్తే..భవిష్య త్‌లో మరింత మెరుగ్గా రాణించేందుకు సిద్ధంగా ఉన్నానని ఈ యువ క్రికెటర్‌ర ఆత్మ విశ్వాసం వ్యక్తం చేస్తున్నాడు.

మెరిసిన మాథ్యూస్

ఆల్‌రౌండ్ ప్రదర్శనతో విజృంభణ

భారత్‌పై విండీస్ ఘన విజయం

ముంబై: భారత్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వెస్టిండీస్ మహిళల జట్టు అదిరి పోయే బోణీ కొట్టింది. మంగళ వారం జరిగిన రెండో టీ20లో విండీస్ 9 వికెట్ల తేడాతో టీమ్‌ఇం డియాపై ఘన విజయం సాధిం చింది. భారత్ నిర్దేశించిన 160 పరుగుల లక్ష్యాన్ని విండీస్ వికెట్ నష్టానికి 15.4 ఓవర్లలో విజయా న్నందుకుంది. కెప్టెన్ హిలీ మాథ్యూస్ (47 బంతుల్లో 85 నాటౌట్, 17ఫోర్లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో కదంతొక్కింది. భారత బౌలర్లను ఉతికి ఆరేస్తూ జట్టుకు అలవోక విజయాన్ని అందించింది. టీమ్‌ఇండియా పేలవ ఫీల్డింగ్ కొంపముంచగా, సైమా ఠాకూర్ (1/28)కు ఏకైక వికెట్ దక్కింది. తొలుత కెప్టెన్ స్మృతి మందన (62), రీచా ఘోష్ (32) రాణించడంతో భారత్ 20 ఓవర్లలో 159/9 స్కోరు చేసింది. హెన్రీ, డాటిన్, మాథ్యూస్, ఫ్లెచర్ రెండేసి వికెట్లు తీశారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణించిన మాథ్యూ స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

టాప్-3లోకి మందన

ఐసీసీ వన్డే, టీ20 ర్యాంకింగ్స్

దుబాయ్: భారత మహిళల స్టార్ క్రికెటర్ స్మృతి మందన తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తాచాటింది. మంగళవారం విడుదలైన ర్యాంకింగ్స్‌లో మందన వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడు ర్యాంక్‌లు మెరుగుప ర్చుకుని 734 పాయింట్లతో రెండో ర్యాంక్‌కు చేరుకుంది. రెండు ర్యాంక్‌లు చేజార్చుకున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 13వ ర్యాంక్‌కు పడి పోయింది. ఇటీవల ఆస్ట్రేలియాతో ఆఖరి వన్డేలో సెంచరీ చేయడం ద్వారా మందన తన ర్యాంకింగ్స్‌ను మెరుగుపర్చుకుంది. మరోవైపు టీ20 ర్యాంకింగ్స్‌లోనూ 741 పాయింట్లతో ఒక స్థానం ఎగబాకిన మందన మూడో ర్యాంక్‌కు చేరుకుంది.

కివీస్ ఘన విజయం

- **సిరీస్ ఇంగ్లండ్ సొంతం**



హామిల్టన్: ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో న్యూజిలాండ్ 423 పరు గుల తేడాతో ఘన విజయం సాధించింది. అయితే మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఇంగ్లండ్ 2-1తో కైవసం చేసుకుంది. మంగళ వారం ముగిసిన టెస్టులో కివీస్ నిర్దేశించిన 658 పరుగుల లక్ష్యఛేదన కోసం ఓవర్‌నైట్ స్కోరు 18/2తో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 234 పరుగులకు ఆలౌటైంది. పిచ్ పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచు కుంటూ కివీస్ బౌలర్లు సాంట్నర్ (4/85), సౌథీ (2/34), హెన్రీ (2/62) ధాటికి ఇంగ్లండ్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. బెతెల్ (76), రూట్ 54) అర్ధసెంచరీ లతో రాణించారు. గాయం కార ణంగా కెప్టెన్ బెన్ స్టోక్స్ బ్యాటిం గ్‌కు రాలేదు. సాంట్నర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', బ్రూక్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' దక్కింది. న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్ టిమ్ సౌథీ టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఇంగ్లం డ్‌తో మూడో టెస్టు ద్వారా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు.

పోరాటమే నిలిపె

రాహుల్, జడేజా అర్ధసెంచరీలు ● రాణించిన ఆకాశ్, బుమ్రా ● భారత్ తొలి ఇన్నింగ్స్ 252/9 ● తప్పిన ఫాలోఆన్ గండం

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ(బీజీటీ) సిరీస్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య గబ్బా ఫైట్ రసవత్తరంగా సాగుతున్నది. వరుణుడి అంతరాయం మధ్య జరుగుతున్న మూడో టెస్టులో ఆధిక్యం చేతులు మారుతూ వస్తున్నది. ఆసీస్ బౌలర్ల ధాటికి సహచర బ్యాటర్లు విఫలమైన వేళ కేఎల్ రాహుల్, జడేజా అర్ధసెంచరీలతో కదంతొక్కారు. ఆసీస్ బౌలింగ్ దాడిని దీటుగా ఎదుర్కొంటూ కీలక ఇన్నింగ్స్ ఆడారు. పోరాడితే పోయే దేమి లేదన్న తరహాలో వీరిద్దరికి తోడు ఆఖర్లో ఆకాశ్‌దీప్, బుమ్రా అడ్డుగోడలా నిలువడంతో ఫాలోఆన్ గండం తప్పింది. కంగారూల సహనానికి పరీక్ష పెడుతూ ఆకాశ్, బుమ్రా బ్యాటింగ్ భారత అభిమానులకు మంచి కిక్కిచ్చింది. స్వల్ప స్కోరుకే పరిమితం చేద్దామనుకున్న ఆసీస్ ఆశలపై నీళ్లు గుమ్మరిస్తూ టీమ్‌ఇండియాను పోటీలోకి తీసుకొచ్చి గబ్బాపై పట్టు నిలుపుకున్నారు.

బ్రిస్బేన్: భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు అభిమానులను అలరిస్తున్నది. ఓవైపు వరుణుడు అంతరాయం కల్గిస్తున్నా.. ఇరు జట్లు తమ పోరాటాన్నే నమ్ముకున్నాయి. పరి స్థితులకు అనుగుణంగా స్వింగ్ రాబడుతూ భారత్‌ను ఆలౌట్ చేద్దామనుకున్న ఆసీస్ ఆశలు నెరవేరలేదు. ఓవర్‌నైట్ స్కోరు 51/4తో నాలుగో రోజు తొలి ఇన్నిం గ్స్‌కు దిగిన టీమ్‌ఇండియా 9 వికెట్లకు 252 పరుగులు చేసింది. ఓపెనర్ కేఎల్ రాహుల్(139 బంతుల్లో 84, 8ఫోర్లు), జడేజా(123 బంతుల్లో 77,7ఫోర్లు, సిక్స్) అర్ధ సెంచరీలతో విజృంభిం చారు. ప్రధాన బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమిత మైన వేళ ఈ ఇద్దరు అద్భుత పోరాట పటిమ కనబరిచారు. ఓవైపు వికెట్లు పడు తున్నా..వెరవకుండా విలువైన భాగస్వా మ్యాలు నెలకొల్పారు. చివర్లో ఆకాశ్‌దీప్ సింగ్(31 బంతుల్లో 27 నాటౌట్, 2ఫోర్లు, సిక్స్), బుమ్రా(27 బంతుల్లో 10 నాటౌట్, సిక్స్) ఆసీస్ బౌలర్లను విసిగెత్తించారు. ఓవైపు హాజిల్‌వుడ్ గాయంతో మ్యాచ్ మధ్యలోనే వెనుదిరుగగా, ఆ భారాన్ని కమిన్స్(4/54), స్టార్క్(3/83), లియాన్(1/54) మోశారు. ఇప్పటికే ఫాలోఆన్ గండం నుంచి బయటపడ్డ టీమ్‌ఇండియా..193 పరుగుల వెనుకంజలో కొనసాగుతున్నది. బుధవారం ఆటకు ఆఖరి రోజు. ఏదైనా అద్భుతం జరిగితే తప్పా..ఫలితం వచ్చే అవకాశం లేదు.

రాహుల్, జడేజా రాణించగా:

తామేంత విలువైన ప్లేయర్లమో కేఎల్ రాహుల్, జడేజా మరోమారు నిరూపించుకు న్నారు. ఓపెనర్‌గా వచ్చిన రాహుల్ మంచి పరిణతి కనబర్చగా, జడేజా..ఆఖరి వరుస ప్లేయ ర్లతో కలిసి బ్యాటింగ్ కొన సాగించాడు. నాలుగో రోజు కమిన్స్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్ మొదటి బంతికే రాహుల్ 33 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో స్మిత్ వదిలిపె ట్టాడు. దీంతో ఊపిరి పీల్చుకున్న రాహుల్..మరోమారు అలాంటి అవకాశమి వ్వలేదు. పిచ్‌పై స్వింగ్‌ను అంచనా వేస్తూ మంచి బంతులను గౌరవిస్తూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఏ బంతిని షాట్ ఆడాలో, ఏ బంతిని విడిచిపెట్టాలో కచ్చితంగా అంచనా వేస్తూ రాహుల్ బ్యాటింగ్ చేశాడు. మరో ఎండ్‌లో తన ఫామ్ లేమిని కొనసా గిస్తూ కెప్టెన్ రోహిత్(10) కమిన్స్‌కు వికెట్ ఇచ్చుకున్నాడు. ఈ తరుణంలో క్రీజులోకొ చ్చిన జడేజాతో రాహుల్ జతకలిశాడు. వీరి ద్దరు కంగారూ బౌలింగ్ దాడిని తిప్పికొడుతూ కీలక పరుగులు జోడించారు. లియాన్ బౌలిం గ్‌లో స్లిప్‌లో స్మిత్ క్యాచ్‌తో రాహుల్ ఔట్ కావ డంతో ఆరో వికెట్‌కు 67 పరుగుల భాగస్వా మ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత ఇన్నింగ్స్ బాధ్యతను జడేజా భుజానేసుకున్నాడు. నితీ శ్(16)తో కలిసి అర్ధసెంచరీతో మార్క్ అందు కున్నాడు. అయితే నితీశ్, జడేజాను కమిన్స్ ఔట్ చేయగా, సిరాజ్(1)ను స్టార్క్ బుట్టలో వేసుకున్నాడు. ఇక్కడి నుంచి ఆకాశ్‌దీప్, బుమ్రా పట్టువదలకుండా పోరాడారు. ముఖ్యంగా ఆకాశ్‌దీప్ ఆత్మవిశ్వాసంతో పరు గులు కొల్లగొట్టాడు. ఫాలోఆన్ మార్క్ దాట గానే టీమ్‌ఇండియా డగౌట్‌లో ప్లేయర్లు సంబురాలు చేసుకున్నారు. వీరిద్దరు 10 వికె ట్‌కు 39 పరుగుల అజేయ భాగస్వామ్యంతో కొనసాగుతున్నారు.

సంక్షిప్త స్కోర్లు

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 445 ఆలౌట్,
భారత్ తొలి ఇన్నింగ్స్: 252/9(రాహుల్ 84, జడేజా 77, కమిన్స్ 4/80, స్టార్క్ 3/83)

ప్రపంచ చెస్ చాంపియన్‌గా నిలిచిన యువ గ్రాండ్‌మాస్టర్ గుకేశ్‌ను మంగళవారం చెన్నైలో సన్మానిస్తున్న తమిళనాడు సీఎం స్టాలిన్, డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్. ఈ కార్యక్రమంలో గుకేశ్ తల్లిదండ్రులతో పాటు విశ్వనాథన్ ఆనంద్ పాల్గొన్నారు.

షాకు చుక్కెదురు

- **ముంబై జట్టులో దక్కని చోటు**

న్యూఢిల్లీ: ముంబై స్టార్ క్రికెటర్ పృథ్వీషాకు చుక్కెదురైంది. ఈనెల 21 నుంచి మొద లయ్యే విజయ్‌హజారే వన్డే టోర్నీ కోసం ఎంపిక చేసిన ముంబై జట్టులో షాకు చోటు దక్కలేదు. మంగళవారం 17 మందితో ఎంపిక చేసిన ముంబై జట్టు నుంచి ఈ యువ క్రికెటర్‌కు ఉద్వాసన పలికారు. తాజాగా ముగిసిన సయ్యద్ ముస్తాక్‌అలీ టీ20 టోర్నీ గెలిచిన ముంబై జట్టులో ఉన్న పృథ్వీని హజారే టోర్నీకి సెలెక్టర్లు పక్కన పెట్టారు. దీనిపై తన ఇన్‌స్టాగ్రామ్‌లో షా స్పందిస్తూ 'చె ప్పండి దేవుడా..నేను ఇంకా ఏం చూడాలి. 65 ఇన్నింగ్స్ 55.7 సగటుతో 3399 పరు గులు, 126 స్ట్రైక్‌రేట్ ఉంది. ఎంపికకు నేను సరిపోనా? కానీ నీపై ఇంకా నమ్మకం ఉంచు కుంటాను. తిరిగి జట్టులోకి వస్తానన్న నమ్మకం నాకుంది' అని రాసుకొచ్చాడు. విజయ్ హజారే టోర్నీలో ముంబైకి శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

భారత్‌లో వరల్డ్ బాక్సింగ్ ఫైనల్

న్యూఢిల్లీ: భారత్‌లో మరో ప్రతిష్ఠాత్మక బాక్సింగ్ టోర్నీకి రంగం సిద్ధమైంది. వచ్చే ఏడాది నవంబర్‌లో వరల్డ్ బాక్సింగ్ ఫైనల్‌కు భారత్ ఆతిథ్యమివ్వ బోతున్నది. దీనికి తోడు ప్రపంచ బాక్సింగ్ కాంగ్రెస్ భేటీ జరుగనుంది. ఈ మేరకు ప్రపంచ బాక్సింగ్ సమాఖ్య మంగళవారం ఒక ప్రకటనలో అధికారి కంగా పేర్కొంది. గతేడాది మహిళల ప్రపంచ బాక్సింగ్ టోర్నీకి వేదికైన భారత్ 2025లో వరల్డ్ బాక్సింగ్ ఫైనల్ జరుగనుండటం చాలా సంతోషంగా ఉందని జాతీయ బాక్సింగ్ ఫెడరేషన్ (బీఎఫ్ఐ) అధ్యక్షుడు అజయ్‌సింగ్ అన్నారు. 'ప్రతిష్ఠాత్మక టోర్నీలకు భారత్ వేదిక కావడం గర్వంగా ఉంది. మెగాటోర్నీ ద్వారా దేశంలో బాక్సింగ్‌కు మరింత ఆదరణ పెరుగుతుంది' అని పేర్కొన్నారు.

హాజిల్‌వుడ్ ఔట్

బ్రిస్బేన్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ(బీజీటీ) సిరీస్‌లో ఆస్ట్రేలియాకు భారీ షాక్ తగిలింది. ప్రధాన పేసర్ జోష్ హాజిల్ వుడ్ గాయం కారణంగా టీమ్‌ఇండి యాతో మిగిలిన రెండు టెస్టులకు దూర మయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. గబ్బా టెస్టు నాలుగో రోజు ఆటలో బౌలింగ్‌కు దిగిన హాజిల్‌వుడ్ ఆట మధ్యలోనే కాలిపిక్క నొప్పితో పెవి లియన్ చేరాడు. గాయం తీవ్రతను అంచనా వేసేందుకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌లకు హాజిల్‌వుడ్ అందుబా టులో ఉండే చాన్స్ లేదని ఆసీస్ సహ యక కోచ్ వెటోరీ తెలిపాడు. హాజిల్ వుడ్ స్థానంలో స్కాట్ బోలాండ్ జట్టు లోకి రానున్నాడు.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No. 437, Near Velama Kalyana Mandapam, Devera Yanjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078.
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.